# కారు.. జోరు

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- బీఆర్ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం
- అభివృద్ధి చేస్తున్న వారి వెంటే తాము..
- భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో నినాదం..



పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



ఎమ్మెల్యే బాజిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కామారెడ్డి/మోర్తాడ్/నిజామాబాద్ రూరల్/ఆర్మూర్/ రెంజల్/ముప్కాల్/మెండోరా, అక్టోబర్ 27 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌లోకి చేరికల జోరు కొనసాగుతున్నది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వడ్లూర్, టేక్రియాల్‌కు చెందిన 100 మంది, భిక్కనూర్ మండలం కాచాపూర్, రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది బీజేపీ,కాంగ్రెస్‌కు రాజీనామా చేసి విప్ గంపగోవర్ధన్, ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమలరెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు పేద ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు.ఈ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేసి కారు గుర్తుకు ఓటు వేసి కామారెడ్డి నుంచి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ పాల్గొన్నారు.

**మంత్రికి మద్దతుగా..**

రానున్న ఎన్నికల్లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా మోర్తాడ్‌కు చెందిన దూదేకుల సంఘం సభ్యులు వేల్పూర్‌లో మంత్రి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదే విధంగా మెండోరా, ముప్కాల్ మండల కేంద్రాల్లో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి వేముల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే బాజిరెడ్డి సమక్షంలో..**

నిజామాబాద్ నగర శివారులోని 1వ డివిజన్ పరిధిలో ఉన్న కాలూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నం రాజేశ్వర్‌రెడ్డి, ఎన్నం నర్సారెడ్డి, జిన్న సంపత్‌రెడ్డితో పాటు పలువురు నిజామాబాద్‌లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి వీజీగౌడ్‌ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నుడా చైర్మ న్ ఈగ సంజీవరెడ్డి, బోర్గాం(పీ) సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కాలూర్ గ్రామ పెద్దలు జిన్న వెంకట్‌రెడ్డి, పడిగెల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో..**

ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో ఆర్మూర్ నియోజకవర్గ కుర్మ సంఘం సభ్యులు, పెర్కిట్‌కు చెందిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**బీఆర్ఎస్‌లోకి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి అనుచరుడు**

రెంజల్ మండలం సాటాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి హాజరైన బోధన్ ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు కాంగ్రెస్‌కు చెందిన ఫిరోజ్‌బేగ్, రెంజల్ మాజీ ఉప సర్పంచ్ గవాస్కర్‌తోపాటు బోర్గాం, నీలా, కందకుర్తి, తాడ్‌బిలోలి, రెంజల్, వీరన్నగుట్ట తండా, దూపల్లి, దండిగుట్ట, కూనేపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు.



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు



ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో..

# బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా తీర్మానాల వెల్లువ



స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి తీర్మాన కాపీని అందజేస్తున్న ఎత్తొండ గ్రామానికి చెందిన రెడ్డికా కులస్తులు

కోటగిరి/బాన్సువాడ/మాక్లూర్, అక్టోబర్ 27 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామంటూ తీర్మానాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కోటగిరి మండలం ఎత్తొండ గ్రామానికి చెందిన రెడ్డికా కులస్తులు సుమారు వందమంది ప్రత్యేకంగా బస్సులో బాన్సువాడకు వెళ్లి స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన కాపీని శుక్రవారం అందజేశారు. అదే విధంగా బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు, బాన్సువాడ పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు స్పీకర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేసి అందజేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో ఎత్తొండ ఎంపీటీసీ అగ్గు కల్పనా హన్మంతు, గుంజరి కిష్టయ్య, గంగొల్ల స్వామి, బొర్రొల గోపి, బుడ్డోల అశోక్, బుడ్డోల మనోహర్, శివరాం గోపి, పెద్దోల్ల లింగారెడ్డితో పాటు సోంపూర్ ఎంపీటీసీ అనంత విఠల్ ఉన్నారు.

**జీవన్‌రెడ్డికి మద్దతుగా..**

మాక్లూర్ మండలంలోని కల్లెడ గ్రామంలోని గంగపుత్ర సంఘం సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు వైస్ ఎంపీపీ సుక్కి సుజాత ఆధ్వర్యంలో తీర్మాన పత్రాన్ని శుక్రవారం అందజేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్, జీవన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నదని, అభివృద్ధికి ఆకర్షితులై మద్దతు తెలుపుతున్నామన్నారు.



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వెంటే ఉంటామంటూ తీర్మానం చేసిన కాపీని చూపుతున్న కల్లెడ గంగపుత్ర సంఘం సభ్యులు


## నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, SANYYA AYESHA BEGUM D/o. MOHAMMED SADIK ALI (OLD NAME) R/o. H.No.12-49, Adloor Yellareddy (V), Sadashiv Nagar (M), Kamareddy (Dist.) I Have Changed My Name As SANIYA AYESHA BEGUM D/o. MOHAMMED SADIQ ALI (NEW NAME).

NTZ-318519

**WANTED TEACHERS**

★Wanted Teachers to Teach Nursery to VII (E/M), PET, Vice Principal, Principal, Office boy, Clerk, Incharges, Contact (Saloora, Bodhan) Cell: 9948378237

NTZ-318467

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

**PLOT FOR SALE**

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.

NT-318030

**WANTED**

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.

NT-320424

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.